క్లుప్తంగా

ఉచిత విద్య, వైద్యం, తాగునీరు లక్ష్యం

రాజమహేంద్రవరం సిటీ: రాష్ట్రంలో ఉచిత విద్య, వైద్యం, తాగునీరు అందించే లక్ష్యంగా జనవాహిని పార్టీ నిరంతరం పోరాటం సాగిస్తుందని రాష్ట్ర అధ్యక్షుడు ప్రసాద్‌బాబు తెలిపారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు సాధన, 55 సంవత్సరాలకు పదవీ విరమణ వయస్సు, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణపై పోరాటం సాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి వేమన గణేష్ పాల్గొన్నారు.

నమ్ముకున్న వారికి కొంగుబంగారం పోలేరమ్మ

రాజమహేంద్రవరం సిటీ: అమ్మ దయ, చల్లని దీవెనలు ఉంటే జీవితంలో ఒడిదొడుకులే ఉండవని ఎంపీ, వైఎస్సార్ సీపీ సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్‌రామ్ అన్నారు. ఆదివారం నగరంలోని 10వ డివిజన్ మోరంపూడి పోలేరమ్మ తల్లి జాతర మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతరలో గరగలు, డప్పు వాయిద్యాలు, పలువురు కళాకారుల విచిత్ర వేషధారణల విన్యాసాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఆ జగన్మాతను నమ్ముకున్న వారికి కొంగు బంగారమై కాపాడుతుందన్నారు. పోలేరమ్మను చూడగానే మనసు భక్తిపారవశ్యంతో ఉప్పొంగిందన్నారు. రాజమహేంద్రవరం నగర వాసులపై కరుణా కటాక్షాలు పరిపూర్ణంగా ప్రసరింపజేయమని కోరినట్లు తెలిపారు.

జేగురుపాడులో ప్రచారం

కడియం: మండలంలోని జేగురుపాడులో టీడీపీ అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్యచౌదరి ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆ పార్టీ నాయకులు మర్రెడ్డి రమేష్, పాతూరి రాజేష్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు పార్టీలో చేరారు.

వైఎస్సార్ సీపీలో చేరిన జైభీమ్ యువత

నిడదవోలు: పట్టణంలోని బసివిరెడ్డిపేటకు చెందిన 20 మంది డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జైభీమ్ యూత్ సభ్యులు ఆదివారం వైఎస్సార్ సీపీలో చేరారు. బసివిరెడ్డిపేటలో జరిగిన కార్యక్రమంలో వారందరికీ ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో యువత పాత్ర చాలా కీలకం అన్నారు. పార్టీ విజయానికి కష్టపడి పని చేసి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రి చేసుకునేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, వైస్ చైర్మన్ యలగాడ బాలరాజు, అడపారాజు, ఉర్ల హరికృష్ణ, మేడపాటి రాంబాబురెడ్డి, ఎరుబండి సతీష్ పాల్గొన్నారు.

రాగి వైరు చోరీపై కేసు నమోదు

నిడదవోలు రూరల్: మండలంలోని కోరుమామిడి గ్రామంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం చేసి, అందులోని రాగి వైరును చోరీ చేసిన ఘటనపై కేసు నమోదు చేసినట్టు సమిశ్రగూడెం ఎస్సై రమేష్ ఆదివారం తెలిపారు. కోరుమామిడికి చెందిన రైతు వింతా గంగాధర్‌రెడ్డి పొలం వద్ద గల ట్రాన్స్‌ఫార్మర్‌ను ఈనెల 26వ తేదీ రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసి రూ.6 వేల విలువ చేసే రాగి వైరు చోరీకి పాల్పడ్డారు. దీనిపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

కొనసాగుతున్న మేరీమాత ఉత్సవాలు

తాళ్లపూడి: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని, దేవుని ఆరాధించాలని మండలంలోని వేగేశ్వరపురం మేరీమాత పుణ్యక్షేత్రం డైరెక్టర్ ఫాదర్ టి.జాన్ అన్నారు. ఈ గ్రామంలోని నిత్య సహాయ గోదావరి మేరీమాత పుణ్యక్షేత్ర మహోత్సవాలు ఆదివారం రెండో రోజు కూడా ఘనంగా కొనసాగాయి. ఫాదర్ టి.జాన్ ఆధ్వర్యంలో పరిశుద్ధ జపమాల, దివ్య బలి పూజ నిర్వహించారు. రెవరెండ్ ఫాదర్ వీసీ జార్జ్ ఆధ్వర్యంలో స్వస్థత ప్రార్థనలు చేశారు. గాయక బృందం మేరీమాత ప్రార్థనా గీతాలు ఆలపించింది. దూర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. పలువురు మహిళలు వేళంగిణి మాత వద్ద కొవ్వొత్తులు వెలిగించారు. కానుకలు సమర్పించారు. ఆలయాన్ని విద్యుత్తు దీపాలతో అలంకరించారు.

సినిమాలు

శ్యామల	గీతాంజలి మళ్లీ వచ్చింది
సూర్యమినీ	ఘోస్ట్‌బస్టర్స్
సూర్యప్యాలెస్	గాడ్జిల్లా అండ్ కాంగ్,అభిగెయిల్
స్వామి	దిఫ్యామిలీస్టార్
శివజ్యోతి	లవ్‌గురు
అనుశ్రీ	మంజుమ్మల్‌బాయ్స్
రాజా	బడేమియా చోటేమియా
ఊర్వశి	రత్నం
రంభ	ఓంభీమ్‌బుష్
మేనక	టెనెంట్
అప్సర	టిల్లుస్క్వేర్
కుమారి	టిల్లుస్క్వేర్
నామవరం	
వివిఎస్.మహల్	రత్నం
ధవళేశ్వరం	
మురళీకృష్ణ	గాడ్జిల్లాఅండ్‌కాంగ్
కడియం	
వెంకటసూర్య	రత్నం

ముస్లింల ప్రయోజనాలు కాపాడాలి

వైఎస్సార్ సీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు విక్టరీ ఖాదర్ బాషా




సమావేశంలో పాల్గొన్న విక్టరీ ఖాదర్ బాషా, ఎంపీ భరత్‌రామ్, డాక్టర్ శ్రీనివాస్, రౌతు తదితరులు. సమావేశంలో పాల్గొన్న ముస్లిం నాయకులు, కార్యకర్తలు

రాజమహేంద్రవరం సిటీ: మతతత్వ బీజేపీతో జత కట్టి ముస్లింల ప్రయోజనాలకు భంగం కలిగిస్తామన్న తెలుగుదేశం, జనసేన కూటమి పక్షాల అభ్యర్థులను చిత్తుగా ఓడించి తమ సత్తా చాటేందుకు ఆంధ్ర రాష్ట్ర ముస్లిం సమాజం అంతా కంకణబద్ధులై కృషి చేయాలని వైఎస్సార్ సీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ మాజీ అధ్యక్షుడు విక్టరీ ఖాదర్ బాషా పిలుపునిచ్చారు. ఆదివారం రాజమహేంద్రవరంలో స్థానిక రజక కల్యాణ మంటపంలో జరిగిన మైనార్టీల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనారిటీల ప్రయోజనాల పట్ల ఎటువంటి శ్రద్ధ లేని దుర్మార్గుడు చంద్రబాబు నాయుడని ఆగ్రహం వ్యక్తం చేశారు. దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ముస్లింలకు ఇచ్చిన 4శాతం రిజర్వేషన్‌ను రద్దు చేస్తామని కూటమి పక్షమైన బీజేపీ నాయకులు పదే పదే ప్రకటిస్తున్నా చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు దానిని ఖండించకపోవడం మైనార్టీల ప్రయోజనాలు పట్ల వారికున్న చిన్న చూపునకు నిదర్శనమన్నారు. ముస్లింలకు దేశంలోనే అత్యధిక ప్రయోజనాలు చేకూర్చిన ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతారన్నారు. ముస్లింలకు సంక్షేమాన్ని, విద్యా ఉద్యోగ ఉపాధి రంగాల్లో మేలు చేయడానికి తనకు తానే పోటీగా పనిచేస్తున్నందుకు గౌరవ ముఖ్యమంత్రి జగనన్నకు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ గూడూరు శ్రీనివాస్, సిటీ అసెంబ్లీ అభ్యర్థి మార్గాన్ని భరత్‌రామ్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మార్గాని భరత్‌రామ్ మాట్లాడుతూ ముస్లింల ప్రయోజనాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడని నాయకుడు ముఖ్యమంత్రి జగనన్న అన్నారు. ఇప్పటికే నగరంలో సుమారు రూ.15 కోట్ల విలువ చేసే 30 సెంట్ల స్థలాన్ని ముస్లింల షాదీ ఖానా కోసం కేటాయించామన్నారు. త్వరలోనే అత్యాధునిక వసతులతో ఒక మంచి షాదీఖానా నిర్మించి ఇస్తామన్నారు. మతతత్వ శక్తులతో పోరాటంలో ముస్లింలు ముందుండి నడిపించాలని, తనను అఖండ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని అభ్యర్థించారు. పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ముస్లింలకు మేలు చేసే విషయంలో తాను ఎప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. తాను స్థానికుడినని, ఎప్పుడూ అందరికీ అందుబాటులో ఉంటానని, ముస్లింల ప్రయోజనాలు కాపాడే విషయంలో పార్లమెంటులో తన గళాన్ని బలంగా వినిపిస్తానన్నారు. రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాష్‌రావు మాట్లాడుతూ తాను శాసనసభ్యుడిగా ఉన్న సమయంలో వేలాదిమంది ముస్లింలకు ఇళ్లు ఇవ్వగలిగాను అంటే ఆ గొప్పతనం దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఘనతే నన్నారు. అంతకు మించి ముస్లింలకు మేలు జరగాలంటే జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా వక్ఫ్‌బోర్డు అధ్యక్షుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి మొహమ్మద్ ఆరిఫ్, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ నిజాం, జిల్లా మైనార్టీల అధ్యక్షుడు షేక్ వజీరుద్దీన్, నగర అధికార ప్రతినిధి మహమ్మద్ షబ్బీర్, జిల్లా ఉపాధ్యక్షుడు మొహమ్మద్ రమీజ్, జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్లు సయ్యద్ రబ్బాని, జిల్లా నియోజకవర్గ మైనార్టీ సెల్ నాయకులు, వివిధ మసీదుల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, అత్యధిక సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.

ఆమ్ ఆద్మీ పార్టీని వీడి వైఎస్సార్ సీపీలోకి..



నందమూరులో వరప్రసాద్‌ను వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

కొవ్వూరు: మండలంలోని నందమూరుకు చెందిన రిటైర్డు ఏఎస్సై, ఆమ్ ఆద్మీ పార్టీ కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ యంగల వరప్రసాద్ ఆదివారం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. నందమూరు గ్రామంలో ఆయన మెడలో వెంకట్రావు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అంతకు ముందు నందమూరులోని అంబేడ్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. ఆయన సంక్షేమ పాలనకు ఆకర్షితుడినై వైఎస్సార్ సీపీలో చేరినట్టు ప్రకటించారు.మారిన రామకృష్ణ,బొందల లక్ష్మణరావు,మారిన సూర్యచంద్రం తదితరులు పాల్గొన్నారు.

మేనిఫెస్టోతో అన్ని వర్గాలకు మేలు

- ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి వేణుకు జన నీరాజనాలు
- కోలమూరులో విస్తృతంగా ఎన్నికల ప్రచారం



కోలమూరు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో అభివాదం చేస్తున్న మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ

రాజమహేంద్రవరం రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాజాగా ప్రకటించిన మేనిఫెస్టోతో అన్ని వర్గాలకు మంచి జరుగుతుందని రాజమండ్రి రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ప్రజలకు వివరించారు. కోలమూరు గ్రామంలో తాటికొండ విష్ణుమూర్తి, పడాల వీరప్రసాద్, పరిమి దుర్గారావుల ఆధ్వర్యంలో పాతకోలమూరు, కొత్తకోలమూరు, బీసీ పేట, ఓసీల ప్రాంతాల్లో ఆయన పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం 58 నెలల కాలంలో చేపట్టిన సంక్షేమ పథకాలు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట కోసం ఏవిధంగా నిలబడతారో వివరిస్తూ ముందుకు వెళ్తూ ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మంత్రి వేణు కోరారు. ప్రచారంలో మంత్రి వేణుకు ప్రజలు హారతులు పట్టి, జైజగన్..జై వేణు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి వేణు మాట్లాడుతూ తమ నాయకుడు సీఎం జగన్ ఇచ్చిన మాటపై నిలబడతాడని, మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్‌గా భావించి పక్కాగా అమలు చేస్తారన్నారు. గత 58 నెలల కాలంలో నవరత్న సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించిన జగన్‌మోహన్‌రెడ్డి అదే ఉత్సాహంతో జనరంజకమైన మేనిఫెస్టోను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. మేనిఫెస్టోలో ప్రతి హామీని అమలు చేస్తారని, పేద, బడుగు, బలహీనవర్గాలతో పాటు అన్ని వర్గాలకు మంచి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా వైద్య విభాగం అధ్యక్షురాలు డాక్టర్ అనసూరి పద్మలత, మాజీ వైస్ ఎంపీపీ నక్కా రాజబాబు, పార్టీ పెద్దాపురం పరిశీలకులు గిరిజాల బాబు, మాజీ సర్పంచ్ అత్తిలి భీమశంకరం, ఎంఎం అలీ, చెరుకూరి సత్యనారాయణ, పిన్నమరెడ్డి సూర్యచంద్రం, షేక్ చానా, విర్లపల్లి యేసు, లాయర్ శ్రీను, ఆనెం శ్రీనివాస్, కోడమంచిలి కోటి, కోల్లి నాని, షేక్ బాజీ, మౌలాలి, మెల్లిమి గాబ్రియల్, షేక్ కరీముల్లా, పిల్లా శ్రీను, గెడ్డం శ్రీను, మానేపల్లి సుగుణ, పెనుగొండ లక్ష్మణరావు, కోల్లి బాబీ, అల్లాడ గణేష్, నల్లమిల్లి సుబ్బారావు, సేనాపతి వాణి, లావణ్య, ముజ్జు, చిన్నోడు, షేక్ వల్లి, పున్నమరాజు వీర్రాజు, అయినం నాగేశ్వరరావు, నాగేశ్వరరావు, బాలాజీ, బి.వి రావు పాల్గొన్నారు.

సీఎం జగన్ పాలనలో అందరికీ సంక్షేమం

పార్టీలో చేరికల కార్యక్రమంలో మంత్రి వేణుగోపాలకృష్ణ



వైఎస్సార్ సీపీలో చేరిన వారితో మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, గొందేశి శ్రీనివాసులరెడ్డి

రాజమహేంద్రవరం రూరల్ : సీఎం జగన్ పాలనలో అందరికీ సంక్షేమ ఫలాలు అందాయని వైఎస్సార్ సీపీ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. ఆదివారం బాలాజీపేటలో గొందేశిమేన్షన్‌లో ప్రముఖ న్యాయవాది, వైఎస్సార్ సీపీ సీనియర్ నేత గొందేశి శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో పలు ప్రాంతాలకు చెందినవారు టీడీపీ, జనసేనల నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. 16వ డివిజన్‌కు చెందిన బుంగా రమేష్, కె.ఏసు, బుంగా దావీదు, కె.సత్తిబాబు, బి.యేసయ్య, హుకుంపేట పంచాయతీ రామకృష్ణనగర్‌కు చెందిన ఆర్.మణికంత, సీహెచ్ సుందర్, ఆర్.దుర్గాప్రసాద్, కె.సతీష్, వై.లోకేష్, టి.అబ్రహం, వీరబాబు, సిద్ధు, ఆర్.దుర్గాప్రసాద్, ఎం.డి వల్లి, వి వినయ్, ఎ.కిషోర్, ఎం.రోహిత్, వై.నిఖిల్, బి.శరత్, ఎస్.చందు తదితరులు వైఎస్సార్ సీపీలో చేరగా, వారికి మంత్రి వేణుగోపాలకృష్ణ పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి వేణు మాట్లాడుతూ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తాను తోడుగా ఉంటానన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలన్నా, ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలు చేరాలన్నా మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కృషి చేయాలని మంత్రి వేణు పిలుపునిచ్చారు. ముద్దాల అను, దమ్ముప్రసాద్ పాల్గొన్నారు.

జనసేనకు ఝలక్ .. వైఎస్సార్ సీపీలోకి భారీ చేరికలు

స్వాగతించిన ఎంపీ భరత్‌రామ్



జనసేన నుంచి వచ్చిన యువతకు పార్టీ కండువాలు కప్పుతున్న ఎంపీ భరత్‌రామ్. పక్కన రౌతు

రాజమహేంద్రవరం సిటీ: ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నగరంలో జనసేన పార్టీకి కార్యకర్తలు ఝలక్ ఇచ్చారు. జనసేన పార్టీని వీడి భారీ ఎత్తున వైఎస్సార్ సీపీలో చేరారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ మెడికల్ కళాశాల సమీపంలో డాక్టర్ సింగంపల్లి కార్తీక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 200 మందికి పైగా జనసేన యూత్, మహిళలు ఎంపీ, వైఎస్సార్ సీపీ సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్‌రామ్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీలో చేరిన వీరందరికీ ఎంపీ భరత్‌రామ్, రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్‌రామ్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్నా, పేదల జీవన ప్రమాణాలు మెరుగుపరచాలన్నా జగనన్న వల్లనే సాధ్యమన్నారు. ఎంపీగా నగరాన్ని ఏ విధంగా అభివృద్ధి చేసిందీ వివరించారు. ఈ అభివృద్ధి ఆగకూడదని, మరింత వేగంగా పరిగెత్తేలా చేయాలని అందుకు మీ అందరి ఆశీస్సులు, మద్దతు తనకు కావాలని కోరారు. ప్రపంచ వ్యాప్తంగా రాజమహేంద్రవరం వైపు చూడాలన్నదే తన సంకల్పమన్నారు. మోరంపూడి జంక్షన్ వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి మాదిరిగా మరో అయిదారు ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు రానున్న కాలంలో నిర్మించేందుకు ప్రయత్నిస్తానన్నారు. లాలాచెరువు వద్ద ఒక ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. నగరాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలనే విషయంపై పూర్తి అవగాహన ఉందన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత పూర్తి స్థాయిలో దృష్టి సారించి నగర రూపు రేఖలు మార్చేస్తానన్నారు. నగరంలో ఆదిరెడ్డి కుటుంబం 16 సంవత్సరాలు మేయర్‌గా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా పదవులు పొంది వారి వడ్డీ వ్యాపారాలు అభివృద్ధి చేసుకున్నారు తప్పిస్తే నగరాభివృద్ధిపై ఏ మాత్రం దృష్టి సారించలేదన్నారు. టీడీపీ ప్రభుత్వం వల్ల, ఆ పార్టీ నేతల వల్ల నగరానికి ఒరిగిందేమీ లేదు అన్నారు. ఎవరి హయాంలో అభివృద్ధి జరిగిందో గుర్తించి తీర్పు చెప్పమని ప్రజలను ఉద్దేశించి ఎంపీ భరత్‌రామ్ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు చోడిశెట్టి సత్యవాణి, పాలిక శ్రీను, పీతా రామకృష్ణ పాల్గొన్నారు.

విశ్వనగరంగా రాజమహేంద్రవరం అభివృద్ధి

ఎంపీ భరత్‌రామ్



స్థానికుల నుంచి వినతిపత్రం అందుకుంటున్న ఎంపీ భరత్‌రామ్

రాజమహేంద్రవరం సిటీ: నగర అభివృద్ధే లక్ష్యంగా నిరంతర కృషి చేస్తానని ఎంపీ, వైఎస్సార్ సీపీ సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ తెలిపారు. ఆదివారం 42,43 డివిజన్‌లలో పార్టీ డివిజన్ ఇన్‌చార్జిలు నామన వాసు, హసీనా బేగం ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నదీ లేనిదీ లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ నగరాన్ని విశ్వనగరంగా తయారు చేయడమే నా లక్ష్యమన్నారు. నగరంలో చాలా డివిజన్లలో డ్రెయినేజీ సమస్య నెలకొందన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే ఏ వార్డులో ఈ సమస్య ఉందో గుర్తించి పరిష్కరిస్తానని ప్రకటించారు. నగర ప్రజలకు 24 గంటలూ మంచినీరు సరఫరా అయ్యేలా చేస్తానని, ఇందుకు సంబంధించి ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్టు తెలిపారు. ఎంపీగా నగరంలో ప్రధాన సెంటర్లు, రోడ్లు, పార్కులు అభివృద్ధి చేశానని, ఎమ్మెల్యే అయితే క్షేత్ర స్థాయిలో వీధి వీధికీ, ఇంటింటికీ వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఓంకార్, వజ్రనాథ్, సాంబ, సబ్బారపు సూరిబాబు పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్లెల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తా



గోపాలపురం మండలం సంజీవపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి తానేటి వనిత

- ప్రజలకు అందుబాటులో ఉంటా
- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తానేటి వనిత
- పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం

గోపాలపురం: అబద్ధపు హామీలిస్తూ, కూటమి పేరుతో మోసగించేందుకు మీ ముందుకు వచ్చే వారి మాటలను నమ్మవద్దని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, హోం మంత్రి తానేటి వనిత ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. పార్టీ శ్రేణులతో కలసి ఆదివారం ఆమె మండలంలోని సంజీవపురం పంచాయతీ పరిధిలోని సంజీవపురం, రేగులగుంట, నందిగూడెం, జగన్నాథపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారన్నారు. మీ కుటుంబంలో మంచి జరిగితేనే ఓటు వేయండని అడిగిన నేత జగనన్నను గెలిపించుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉండాలన్నారు. తాను గ్రామాల అభివృద్ధికి కట్టుబడి పని చేస్తానని, అందరికీ అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తానని వనిత హామీ ఇచ్చారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఇక్కడి నుంచి ఎమ్మెల్యేగా తనను, రాజమహేంద్రవరం ఎంపీగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో రాష్ట్ర అతిరాస కార్పొరేషన్ చైర్మన్ ఇళ్ల భాస్కరరావు, ఎంపీపీ వుండవల్లి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు కాకులపాటి లలిత, వైఎస్సార్ సీపీ మండల శాఖ కన్వీనర్ పోతిరెడ్డి నాగరాజు, మహిళా కన్వీనర్ యండపల్లి కవిత, సర్పంచ్ ఇళ్ల శ్రీరామమూర్తి, నాయకులు వెలగా శ్రీరామమూర్తి, వంగా మురళి, తిర్నాతి వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు ప్రజల ఆశీర్వాదం

- మంత్రి వేణుగోపాలకృష్ణ
- ఉప్పలూరి ఆధ్వర్యంలో తొర్రేడు, వెంకటనగరం గ్రామాల ఎన్నికల ప్రచారం



తొర్రేడులో ప్రచారం చేస్తున్న మంత్రి వేణుగోపాలకృష్ణ, ఉప్పలూరికి హారతులు ఇస్తున్న మహిళలు

రాజమహేంద్రవరం రూరల్: ప్రజలు 2019 ఎన్నికల్లో మాదిరిగానే ఈ ఎన్నికల్లో కూడా ఆదరించి మరోసారి సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా ఆశీర్వదిస్తారన్న నమ్మకం తమకు ఉందని మంత్రి, వైఎస్సార్ సీపీ రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ అన్నారు. ఆదివారం తొర్రేడు, వెంకటనగరం గ్రామాల్లో పార్టీ మండల అధ్యక్షుడు ఉప్పలూరి వీర వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆద్యంతం గ్రామాల్లో మంత్రికి బ్రహ్మరథం పట్టారు. దారి పొడవునా ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి తమ మద్దతు జగన్‌మోహన్‌రెడ్డికేనని ముక్త కంఠంతో సంఘీభావం తెలిపారు. ఉప్పలూరి సత్యనారాయణ వల్ల గ్రామంలో ప్రతి కుటుంబం ఏదో ఒక విధంగా లబ్ధి పొందిందని ఆయన రుణం తీర్చుకునే అవకాశం ఈ విధంగా వచ్చిందని ఆ గ్రామాల ప్రజలు అన్నారు. ఆయా గ్రామాల ప్రజలను మంత్రి చెల్లుబోయిన వేణు కలుసుకుని జగన్ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించి త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి వైఎస్సార్ సీపీని గెలుపించాలని కోరారు. గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మేనిఫెస్టోలో అంశాలను అమలు చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. జగన్ చేసింది చెప్పుకోడానికి ఎన్నో పథకాలు ఉన్నాయని, అదే చంద్రబాబు చెప్పుకోవడానికి ఒక్కటంటే ఒక్క శాశ్వత పథకం లేదన్నారు. ప్రజలకు హామీ ఇచ్చామంటే చేయాలనే ధోరణిలో సీఎం జగన్ వ్యవహరిస్తారన్నారు. మంచి చేసిన వారిని మన రాష్ట్ర ప్రజలు ఎన్నడూ మర్చిపోరని, తమ ప్రభుత్వం అమలు చేసిన పథకాల ద్వారా ప్రతి ఒక్కరికి ఏదో రకంగా లబ్ధి చేకూరిందన్నారు. ఆ విశ్వాసంతోనే ప్రజలు ఆశీర్వదించి మరొక్కసారి అధికారం ఇస్తారన్న నమ్మకం తమకుందన్నారు. ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి తనను ఎమ్మెల్యేగాను, డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌ను ఎంపీగా గెలిపించి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప్పలూరి రాము, చిట్టూరి శ్రీనివాస్, చిట్టూరి వెంకటరావు, దండమూడి అర్జునరావు, గద్దే సుబ్బారావు, మిరియాల నెహ్రూ, మెప్పిలిరాజు, యడ్ల సురేష్, చోడదాసి రాహుల్, మగ్గం రాంబాబు, రెడ్డి చంటి, మీసాల సురేష్, మోర్తా రమేష్, కొల్లపు శ్రీను, దారా సంజీవయ్య, గుమ్మడి భీముడు, కర్రి సీతారాముడు ,యెరుబండిసాయి, బండారు రాజు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే సంక్షేమం



కొండగుంటూరులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

రాజానగరం: ఎన్నికల సమయంలో ఇష్టానుసారం హామీలిచ్చేసి, అధికారంలోకి వచ్చాక మొహం చాటేసే నాయకులు కావాలా?, ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో నెరవేర్చి, ప్రజలకు అండగా నిలిచే పాలకులు కావాలో మీరే నిర్ణయించుకోవాలని స్థానిక ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా అన్నారు. మండలంలోని కొండగుంటూరు, కొండగుంటూరుపాకలులో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచార రథంపై ఆయా గ్రామాలకు చేరుకున్న ఆయనకు స్థానిక నాయకులు, కార్యకర్తలు మోటారు సైకిళ్ల ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. అనంతరం క్యాడర్‌తోపాటు ఇంటింటికీ వెళ్లి, గడచిన ఐదేళ్లలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అందుకున్న ప్రయోజనాలను గుర్తు చేశారు. ఆయా ప్రాంతాలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. పేదల సంక్షేమం కోసం జగనన్న ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఈ ఎన్నికలలో 'ఫ్యాను' గుర్తుకు ఓటు వేసి, ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. అధికారం కోసం ప్రతిపక్షాలు కూటమి పేరుతో ఆడుతున్న డ్రామాలను నమ్మి మోసపోవద్దన్నారు. కొండగుంటూరుపాకలులో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే రాజా సమక్షంలో టీడీపీ, జనసేకు చెందిన 50 మంది కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే రాజా పార్టీ కండువాలు వేసి స్వాగతం పలికారు. జగనన్న పాలనకు ఆకర్షితులమై చేరినట్టుగా వారు తెలిపారు.